మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

జులై, 2022 సంపుటి 12 , సంచిక 2

www.namastenri.net





## వైభవంగా జరిగిన ఆటా మహా వేడుకలు....

3వ పేజీలో...



రాష్ట్రపతి ఎన్నికలు... బిజెపి అభ్యర్థిగా ద్రౌపది ముర్ము... 7వ పేజీలో...




టీ హబ్ 2ను ప్రారంభించిన కేసీఆర్ 6వ పేజీలో...



అత్యంత ఘనంగా

వైఎస్సార్‌సీపీ ప్లీనరీ


5వ పేజీలో...



ఐటెంసాంగ్‌లో హీరోయిన్ అంజలి 12వ పేజీలో...



హైదరాబాద్‌లో ఇళ్ళ అమ్మకాల జోరు.. 14వ పేజీలో...



ప్రభాస్‌తో - అనుష్క కాంబినేషన్ మరోసారి 12వ పేజీలో...

TRIPURA CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME




**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA Landmark-III


Bowrampet, Hyderabad



Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.



**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.



**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# వైభవంగా జరిగిన ఆటా మహా వేడుకలు....

## వాల్టర్ ఇ కన్వెన్షన్ సెంటర్‌లో తెలుగువాళ్ళ సందడి

## రాజకీయ, సినీరంగ ప్రముఖుల రాక సాహితీవేత్తలతో సదస్సులు...



అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఆటా) అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ నగరంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆటా 17వ తెలుగు మహాసభల సంబరాలు అంబరాన్నంటాయి. వాషింగ్టన్ డీసీ నగరం తెలుగు వారి తో పోటెత్తింది. ఇంత భారీ ఎత్తున అమెరికాలో మహా సభలు నిర్వహించటం తెలుగు కన్వెన్షన్స్ చరిత్రలో మొట్ట మొదటిసారి కావటం విశేషం. కోవిడ్ మహమ్మారి తర్వాత నిర్వహించిన భారీ మొదటి తెలుగు మహాసభలు కావటం మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో నిర్వాహకులు ఈ సభ ఎంతో వ్యయ ప్రయాసలకు వెరవకుండా నిర్వహించటం విశేషం. వాల్టర్ ఇ కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సద్గురు జగ్గీ వాసుదేవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో 15,000 మంది కి పైగా పైగా పాల్గొనటం ఒక విశేషం. జులై 1 వ తారీఖున నిర్వహించిన బాంక్వేట్ డిన్నర్ లో 3000 మందికి పైగా పాల్గొన్నారు. వివిధ రంగాలలో అత్యద్భుతమైన ప్రతిభ పాటవాలు కనబరచిన వారికీ ఆటా అవార్డ్స్ ప్రధానం చేసారు. క్రికెట్ దిగ్గజాలు కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, క్రిస్ గేల్ తదితరులు ఈ బాంక్వేట్ డిన్నర్ లో పాల్గొన్నారు, వీరిని ఆటా ఘనంగా సత్కరించింది. అదే రోజు నిర్వహించిన గోల్ఫ్ టోర్నమెంట్ లో కపిల్ దేవ్, రకుల్ ప్రీత్ సింగ్, సద్గురు జగ్గీ వాసుదేవ్ పాల్గొన్నారు.

125 మందితో స్వాగతోత్సవ జానపద సంబరాలు "మన ఆటా జానపదాల కోట" నిర్వహించారు. 140 మందికి పైగా పాల్గొన్న "తెలుగు మన వెలుగు" కార్యక్రమంలో కూచిపూడి, గోండి, లంబాడి తదితర సంప్రదాయ నృత్య రూపకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మన బడి బాలలు చేసిన శ్రీ కృష్ణ రాయభారం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. బతుకమ్మ పుస్తకాన్ని కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. వద్దిపర్తి పద్మాకర్ గారు నిర్వహించిన అవధానం ఎంతో మందిని విశేషంగా ఆకట్టుకున్నది.



శివమణి, థమన్ మ్యూజికల్ నైట్ శ్రోతలను ఉ ర్రుతలుగించింది. డ్రమ్స్ పైన శివమణి చేసిన విన్యాసం ఆబాలగోపాలాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఉపాసన కామినేని సద్గురు కి వినూత్నమైన ప్రశ్నలు శ్రోతల తరపున అడిగారు. సద్గురు మాట్లాడుతూ పర్యావరణ ముప్పుని నివారించటానికి సారవంతమైన భూమిని ఎలా కాపాడుకోవాలో, ఆహార భద్రతకు దీని ఆవశ్యకత, ఎంత ప్రాముఖ్యం సంతరించుకుందో సోదాహరణంగా "సేవ్ ది సాయిల్" ప్రోగ్రాం గురించి వివరించారు. ఈ సభలకు మగ్దూం సయ్యద్, రవి రాక్లే, సింగర్ సునీత వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. మహిళలు, పిన్నలు పెద్దలు సాంప్రదాయ దుస్తులను ధరించి సందడి చేసారు.

ఆటా మొదటి రోజు సాహిత్య కార్యక్రమాల ప్రారంభ సమావేశంలో ఆంధ్రజ్యోతి సంపాదకులు కే. శ్రీనివాస్, అఫ్సర్, కసిరెడ్డి వెంకట రెడ్డి, ప్రభావతి, స్వామి వెంకటయోగి సమకాలీన సాహిత్యం గురించి మాట్లాడారు. ఆ తర్వాత, జొన్నవిత్తుల తన పారడీ పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'మానకాలపు నవల, కథ' పేరుతో నిర్వహించిన చర్చలో అమెరికాలో ఉన్న కథా, నవలా రచయి-ంతలు పాల్గొని సమకాలీన కథా సాహిత్యం గురించి లోతైన చర్చ చేశారు. రెండవ రోజు సాహిత్య కార్యక్రమాలలో సినిమాకి, సాహిత్యంలో ఉన్న సంబంధం గురించి వివరించడానికి 'సినిమా కథ... సాహిత్య నేపధ్యం' పేరుతో నిర్వహించిన చర్చలో దర్శకులు సందీప్ రెడ్డి వంగ, తనికెళ్ళ భరణి, ధర్మ దోనేపూడి, సుకుమార్, శివ సోమయాజుల పాల్గొన్నారు. చర్చలో భాగంగా ఆడియన్స్ అడిగిన ప్రశ్నలకు దర్శకులు సమాధానాలు ఇచ్చారు. ఆ తర్వాత, 'ఆటా, పాటా, మనం' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబోసు, రామజోగయ్య శాస్త్రి వారి పాటల నేపధ్యాన్నీ వివరించారు. ఈ కార్యక్రమానికి ఆడియన్స్ నుండి విశేషమైన స్పందన లభించింది.

జులై 3 వ తారీఖున ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక కళ్యాణం కోసం నిర్వహించిన శ్రీనివాస్ కళ్యాణం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆటా బ్యూటీ పేజంట్ విజేతలకు రకుల్ ప్రీత్ సింగ్, అడివి శేష్ బహుమతులు అందచేశారు. అమెరికాలో 12 నగరాల నుంచి ఔత్సాహికులు పాల్గొనటం విశేషం.

ఝుమ్మంది నాదం పాటల పోటీలలో మరియు సయ్యంది పాదం నృత్యపోటీలలో పాల్గొన్న మూడు వందల మందిలోని

నమస్తే NRI.నెట్
World Digital News Portal For NRI Telugus

నుండి విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందచేశారు. బిజినెస్ కమిటీ నిర్వహించిన ఎంట్రప్రెన్యూర్ షిప్ అండ్ లైఫ్ సైకిల్ కార్యక్రమంలో జిఎంఆర్ సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సదస్సులో ఉపాసన కామినేని పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి పై నిర్వహించిన సదస్సులో తనికెళ్ళ భరణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ మహాసభలలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మల్ల రెడ్డి, ఎమ్మెల్యేలు ఆళ్ళ వేంకటేశ్వర రెడ్డి , గువ్వల బాలరాజు, కాలే యాదయ్య, బొళ్ళం మల్లయ్య యాదవ్ , గాదారి కిశోర్, వైజాగ్ పార్లమెంట్ సభ్యులు సత్యనారాయణ, రాజమండ్రి శషన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌధరి మరియు ఇతర నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, పటేల్ రమేశ్ రెడ్డి, భవానీ మారికంటి, మన్నవ సుబ్బ రావు తదితర నాయకులు పాల్గొన్నారు. రామచంద్ర మిషన్ ధ్యాన గురువు కమలేష్ పటేల్( దాజి) ప్రత్యేక సందేశం అందించారు.

ఈ మహాసభల నిర్వహణకు విరాలలాను అందచేసిన ధాతలను ఆటా కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ప్రైమ్ హెల్త్ కేర్ సర్వీసెస్ అధినేత డాక్టర్ ప్రేమ్ సాగర్ రెడ్డి గారు ఆటా జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వారు అందరు అమెరికాలో ఎదగటానికి ఆకాశమే కొలమానమని మన జాడ్యాలను విడనాడి అవకాశాలను అందిపుచ్చుకొని ఎంతో అబివృద్ధిలోకి రావాలి అని ఆయన ఆకాంక్షించారు. ప్రేమ్ రెడ్డి గారికి తదుపరి ప్రెసిడెంట్ మధు బొమ్మినేని గారు వేదిక పైకి ఆహ్వానించగ , ఆటా అధ్యక్షుడు భువనేష్ బుజాల తెలుగు శాస్త్రీయ పద్దతిలో ఘనంగా సత్కరించారు. పూర్వ ప్రెసిడెంట్ పరమేష్ భీంరెడ్డి గారు జ్ఞాపికను అందచేశారు.

మాస్ట్రో ఇళయరాజా సంగీత విభావరి అందరిని మైమరిపించి మధురానుభూతులను అందించింది. గురువందనతో సంగీత విభావరి ప్రారంభమై ఎన్నో అద్భుతమైన పాటలను మనో, కార్తీక్ లాంటి ప్రముఖ గాయని గాయకులు అంధిస్తు సంగీతాల ఝురిలో వోలాలడిస్తు ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

ఆటా ప్రెసిడెంట్ భువనేశ్ బుజాల మాట్లాడుతూ ఆటా కార్యవర్గం తన పై ఉంచిన గురుతర బాధ్యతలకు ఎంతో రుణపడి ఉంటాను అని ఉటంకించారు. అమెరికాలో తెలుగు వారి చరిత్రలో నభూతో నభవిష్యతి గా ఈ మహా సభలు నిర్వహించటానికి తోడ్పాటు అందించిన కాన్ఫరెన్స్ కన్వీనర్ సుధీర్ బండారు, కోఆర్డినేటర్ కిరణ్ పాశం తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. కోర్ కమిటీ, ఆడ్ హాక్ కమిటీ, కాట్స్ టీం %ు% వాలంటీర్స్ విశేష కృషి మూలంగానే ఇంతటి ఘనంగా నిర్వహించగలిగామని ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేశారు. ఆటా ఫౌండింగ్ మెంబర్ హనుమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రెసిడెంట్ అండ్ టీం యొక్క కార్యాధ్యక్షత మూలంగానే ఇంత ఘనంగా ఈ మహాసభలు నిర్వహించగలిగామని కొనియాడారు. మీడియా మిత్రులకు, ప్రకటనకర్తలు వాలంటీర్స్, సహకరించిన ప్రతి ఒక్కరికి అట కాన్ఫరెన్స్ కన్వీనర్ సుధీర్ బండారు, కోఆర్డినేటర్ కిరణ్ పాశం ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు.













# వైఎస్ఆర్‌సిపి ప్లీనరీ...పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా జగన్ ఎన్నిక

యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైఎస్ఆర్‌సీ) పార్టీ జీవితకాల అధ్యక్షుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైయస్సార్సీపీ రెండు రోజుల ప్లీనరీ ముగింపు రోజున ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, పార్టీ రాజ్యాంగాన్ని సవరించి, జీవితకాలం అధ్యక్షుడిగా జగన్ ఎన్నికయ్యేలా ప్రక్రియను పూర్తి చేశారు. కాంగ్రెస్‌ను వీడి 2011 మార్చిలో వైఎస్ఆర్‌సీని జగన్ స్థాపించారు. అప్పటి నుంచి పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా వైఎస్ విజయమ్మ కొనసాగుతున్నారు. ఇక.. చివరిసారిగా 2017లో జరిగిన పార్టీ ప్లీనరీలో వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడిగా జగన్ ఎన్నికయ్యారు. విజయవాడ గుంటూరు రహదారిని ఆనుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ప్లీనరీ విజయవంతమైంది. ఈ ప్లీనరీలో ముగింపుసమావేశంలో జగన్ మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మన రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్న సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులు, లబ్ధిదారులపై ఉందని చెప్పారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా వేసినట్లేనని ప్రజలందరికీ వివరించాలని స్పష్టం చేశారు. ఈ మూడేళ్లలోనే 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చి, రాష్ట్రంలో 85 శాతం ఇళ్లకు సంక్షేమ పథకాలను అందిస్తున్నందున రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 175 స్థానాలు గెలుచుకోవడమే మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యం సుసాధ్యమేనని విశ్వాసం వ్యక్తం చేశారు.

**విజయమ్మ రాజీనామా**

కుటుంబంలో కొనసాగుతున్న విభేదాలు, కొడుకు ఏపీలో, కూతురు మరో పార్టీ పెట్టి తెలంగాణలో ఒంటరి పోరాటం చేస్తున్న కారణంగా విజయమ్మ వైఎస్సార్‌సీపీ గౌరవ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు పొరుగు



రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి సారథ్యం వహిస్తున్న తన కుమార్తె షర్మిలకు అండగా నిలిచేందుకు పార్టీని వీడుతున్నట్లు ఆమె తెలిపారు.

# విశాఖకు ఇన్ఫోసిస్ రాక...త్వరలోనే కార్యకలాపాలు

ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తన కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయిలో కసరత్తులను చేస్తోంది. మరో రెండు నెలల్లో విశాఖలో ఇన్ఫోసిస్ కొత్త క్యాంపస్ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒక పక్క ఇన్ఫోసిస్, మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా పనులు వేగవంతం చేస్తున్నాయి. విశాఖలో ఇన్ఫోసిస్ సంస్థ ఏర్పాటు ప్రకటన వెలువడిన తరువాత నుంచి నగరంలో సరైన స్థలం కోసం అన్వేషణ జరుగుతోంది. నగరంలో కొన్ని ప్రాంతాలను పరిశీలించినా అవి అనుకూలంగా ఉండవన్న నిర్ధారణకు వచ్చారు. దీంతో ప్రాథమికంగా ప్లగ్ అండ్ ప్లే విధానంలో సంస్థ కార్యకలపాలు మొదలు పెట్టడానికి వీలుగా రుషికొండ సమీపంలోని ఐటీ హిల్స్‌లో ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. లక్ష చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) విస్తీర్ణం ఉన్న భవనాన్ని అద్దె ప్రాతిపదికన తీసుకుని కార్యకలాపాలు ప్రారంభిస్తారు.

మరోవైపు ఇన్ఫోసిస్‌తో పాటు మరో ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సీఎల్ కూడా విశాఖపట్నంలో తమ యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. టైర్-2 నగరాల్లో విశాఖపట్నం ప్రథమ స్థానంలో ఉండడంతో ఇంకా మరికొన్ని ఐటీ సంస్థలు విశాఖలో తమ యూనిట్ల ఏర్పాటుపై ఆసక్తి కనబరుస్తున్నాయి. దీంతో భవిష్యత్తులో బహుళ జాతి ఐటీ సంస్థలు విశాఖలో అడుగు పెట్టేందుకు మార్గం సుగమం అవుతోంది.



**మహా సిటీ**

**RNI APTEL/2010/34498**

Voume:12 July : 2022 Issue: 2

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# టీ హబ్ 2ను ప్రారంభించిన కేసీఆర్



టీ హబ్. స్టార్టప్‌లకు కేరాఫ్‌అడ్రస్... తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, దేశ,విదేశాల్లోనూ టీ హబ్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. వివిధ రంగాల్లో పెరుగుతున్న స్టార్టప్‌లకు ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రెండో దశ టీ హబ్ నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసింది. గచ్చిబౌలిలోని ట్రిబుల్ ఐటీలో ఏర్పాటు చేసిన టీ హబ్‌లో స్టార్టప్‌లకు స్థలం సరిపోకపోవడంతో కొత్తగా విశాలమైన ప్రాంగణమైన మాదాపూర్-రాయిదుర్గంలోని నాలెడ్జ్ సిటీలో 3.5లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీ హబ్2ను నిర్మించారు. ఇటీవలనే ఈ టీ హబ్ 2ను ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టార్టప్‌ల వాతావరణాన్ని, య-ువతలో అత్యుత్తమ ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు 'టీ హబ్'ను ఏర్పాటు చేశామని.. ఇది దేశానికే రోల్ మోడల్ అని తెలిపారు.



'ఆలోచనలతో రండి.. ఆవిష్కరణలతో వెళ్లండి' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీ-హబ్ రెండో దశను రూ.400 కోట్ల వ్యయంతో హైదరాబాద్‌లోని మాదాపూర్-రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్‌గా నిర్మించారు. 'ఎనిమిదేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగిన కొద్దిరోజులకే ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని నిర్ణయించాం. అందులో భాగంగా 2015లో ఏర్పాటైన టీ-హబ్‌ను విస్తరిస్తూ అత్యంత పెద్దదైన టీ-హబ్ రెండో దశను ప్రారంభించాం. స్టార్టప్‌ల వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ప్రారంభించిన టీ-హబ్ ఇప్పుడు దేశానికే రోల్ మోడల్‌గా మారింది. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు టీ-హబ్ రూపంలో ప్రపంచ స్థాయి సంస్థను సృష్టించగలిగాం. ప్రగతిశీల స్టార్టప్ విధానం ద్వారా కార్పోరేట్లు, విద్యాసంస్థల మధ్య ఫలవంతమైన భాగస్వామ్యం ఏర్పడింది. టీ-హబ్ ఏర్పాటు ద్వారా ఎంటర్‌ప్రెన్యూర్లకు అవసరమైన వీ-హబ్, టీ-వర్క్స్, టాస్క్, రిచ్, టీఎస్ఐసీ వంటి సోదర సంస్థల ఏర్పాటుకు బాటలు పడ్డాయని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

టీ-హబ్ తొలిదశ ద్వారా 2 వేలకుపైగా స్టార్టప్‌లకు ఊతమివ్వడంతోపాటు 1.19 బిలియన్ డాలర్ల నిధులు సమకూరాయి. వెంచర్ క్యాపిటలిస్టులు, ఏంజిల్ ఇన్వెస్టర్లతో స్టార్టప్‌లను అనుసంధానం చేయడంలో టీ-హబ్ ఎనలేని పాత్ర పోషించింది. ఇప్పుడు కొత్తగా అందుబాటులోకి వస్తున్న టీ-హబ్ రెండో దశ తొలిదశ కంటే ఐదు రెట్లు పెద్దది. టీ-హబ్‌తో ప్రపంచంలో పది అగ్రశ్రేణి స్టార్టప్ వాతావరణం కలిగిన ప్రాంతాల జాబితాలో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. నిధులను రాబట్టడంలో ఆసియాలోని 15 అగ్రశ్రేణి స్టార్టప్ వాతావరణాల్లో తెలంగాణకు చోటు దక్కింది. 2021లో తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టమ్ విలువ 4.8 బిలియన్ డాలర్లుగా ఉంది. తెలంగాణ స్టార్టప్‌లు మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఐటీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్ రంగాలకు తోడ్పాటును అందిస్తున్నాయి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశుధ్యం, పర్యావరణం వంటి సామాజిక రంగాలకు సంబంధించిన ఉత్పత్తుల రూపకల్పన, ఆయా రంగాల్లో సమస్యలకు పరిష్కారాలనూ కనుగొన్నాయి. తెలంగాణ స్టార్టప్, ఇన్నోవేషన్ పాలసీ వంటి ప్రగతిశీల విధానాల వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి.

ఈ సమావేశంలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సైయంట్ సంస్థ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా 21 యూనికార్న్‌లు, పలు స్టార్టప్ సంస్థల ప్రతినిధులను సీఎం కేసీఆర్ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మర్రి జనార్ధనరెడ్డి, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, టీఎస్‌టీఎస్ చైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావు, సీఎస్ సోమేశ్‌కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో వివ్వి ద కంపెనీలు, స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఎన్నికలు... బిజెపి అభ్యర్థిగా ద్రౌపది ముర్ము... విపక్షాల అభ్యర్థిగా యశ్వంత్ సిన్హా

దేశంలో రాష్ట్రపతి ఎన్నికలు కీలకంగా మారాయి. అధికార పార్టీ బిజెపి నుండి రాష్ట్రపతి పదవికి ద్రౌపది ముర్ము పోటీ చేస్తున్నారు. కాగా విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ చేస్తున్నారు. ఈసారి రాష్ట్రపతి ఎన్నికను పాలకపక్షంతోపాటు ప్రతిపక్షం కూడా సీరియస్‌గా తీసుకుంది. దాంతో తమ తమ అభ్యర్థులకు మద్దతుగా తమ తమ రాష్ట్రాల్లో ప్రచారాన్ని అటు బిజెపి ఇటు ప్రతిపక్షాలు చేస్తున్నాయి. రాబోయే 2024ఎన్నికల సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్రపతిగా తమ అభ్యర్థి ఉంటే లాభం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో అటు బిజెపి, ఇటు విపక్షాలు ఉన్నాయి. దానికి తోడు వచ్చే ఎన్నికల్లో అధికార బిజెపికి మళ్ళీ అంత మెజారికీట వస్తుందో రాదో చెప్పలేని పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోంది. ఏదో అద్భుతం జరిగితే తప్ప ఏ ఒక్క పార్టీ కూడా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధైర్యంగా చెప్పలేని స్థితి.

సరిగ్గా ఇలాంటి సమయం కోసమే విపక్షాలు ఎదురుచూస్తున్నాయి. అవన్నీ కలసి ఫ్రంట్ గా మారి రాష్ట్రపతిని ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ఏర్పాటుకు పిలుస్తారు అన్న ఆశలు ఉన్నాయి. అయితే ఇక్కడే రాష్ట్రపతి పాత్ర చాలా ఇంపార్టెంట్ గా



మారింది. విచక్షణతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఎవరు ప్రభుత్వాన్ని మెజారిటీతో నడుపుతారనే నమ్మకం రాష్ట్రపతికి కలిగితే వారినే పిలిచి సర్కార్ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతారు. అందుకే రాష్ట్రపతి భవన్‌లో తాము ప్రతిపాదించిన అభ్యర్థి గెలిస్తే బాగుంటుంది అనే ఆలోచనతోనే ఈ పోటీ నెలకొంది. ఇదిలా ఉంటే రాష్ట్రపతి పదవి అంటే రబ్బర్ స్టాంప్ అనే విమర్శలు చేసేవారికి జవాబు చెప్పాలీ అంటే చాలానే ఉంది. రాష్ట్రపతికి రాజ్యాంగం ప్రకారం చాలా విశేష అధికారాలు ఉన్నాయి. ఆయన ప్రధానిని నియమిస్తారు.. ఆయన మంత్రిమండలి ఇచ్చే సలహాతో తాను ప్రభుత్వాన్ని నడుపుతారు. ఈ దేశంలో అమలు అయ్యే ప్రతీ చట్టం రాష్ట్రపతి సంతకం చేశాకే వెలువడుతుంది. ఇక దేశ అత్యున్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తిని కూడా రాష్ట్రపతి నియమిస్తారు. హైకోర్టులలో న్యాయమూర్తులను కూడా ఆయనే నియమిస్తారు. అలాగే త్రివిధ దళాధిపతులకు ఆయన నాయకత్వం వహిస్తారు. ఇక రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 నుంచి 360 దాకా పేర్కొన్న మేరకు చూస్తే రాష్ట్రపతికి విశేష అధికారాలు ఉన్నాయి. అవి ఏంటంటే పౌరులకు ఉన్న ప్రాథమిక హక్కులను ఆయన రద్దు చేయవచ్చు.

కాగా రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణలోని అధికార పార్టీ టీఆర్ఎస్ ప్రతిపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం బిజెపి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు తమ మద్దతు ఇస్తున్నట్లు తెలియజేసింది.



# శింజో హత్యపై భారత్ దిగ్భ్రాంతి

జపాన్ మాజీ ప్రధాని షింజో అబే దారుణ హత్యకు గురయ్యారు. జపాన్ లోని నారా నగరంలో లిబరల్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారంలో ఉండగా ఆయనపై కాల్పులు జరిగాయి. వేదికపై డెమొక్రటిక్ అభ్యర్థుల తరఫున ప్రసంగిస్తూ షింజో అబే ఒక్కసారిగా కుప్పకూలి మరణించారు. కాగాషింజో అబే...జపాన్ ప్రధానమంత్రిగా లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడిగా 2006 నుంచి 2007 వరకు.. మళ్లీ 2012 నుంచి 2020 వరకు పనిచేశారు. 2012లో కొంతకాలం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. జపాన్ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా ఉన్న రికార్డు షింజో అబె పేరు మీదే ఉంది. అనారోగ్య కారణాలతో షింజో అబే ప్రధాని పదవికి రాజీనామా చేశారు. భారత్ కు మంచి మిత్రుడిగా షింజో అబేకు మంచి పేరుంది. పలుమార్లు భారత్ లోనూ పర్యటించారు. ఈ నేపథ్యంలో షింజో అబేపై కాల్పుల ఘటన భారత్ లోనూ కలకలం సృష్టించింది. ఆయనకు కేంద్రం పద్మవిభూషణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# లండన్‌లో ఘనంగా 'టాక్' బోనాల వేడుకలు




తెలంగాణ అసోసియేషన్ అఫ్ యునైటెడ్ కింగ్డమ్ (టాక్) ఆధ్వర్యంలో లండన్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యూకే నలుమూలల నుంచి సుమారు 1000కి పైగా ప్రవాస కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ వేడుకలకు స్థానిక ఎంపీలు వీరేంద్ర శర్మ, సీమ మల్హోత్రా, రూత్ కాడ్బరి, హౌన్సలౌ డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వదేశం లో జరుపుకున్నట్టు సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, లండన్ వీదుల్లో తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వీరేంద్ర శర్మ మాట్లాడుతూ.. యూకేలో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలంతా సమాజ సేవలో ఎంతో క్రియాశీలకంగా పాల్గొంటారని, వీరి స్ఫూర్తి చాలా గొప్పదని తెలిపారు. విదేశాల్లో ఉన్నపటికీ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలని ప్రపంచానికి చాటి చెప్తున్నా తీరు చాలా గొప్పగా ఉందని ప్రశంసించారు. టాక్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. లండన్ నగరం భిన్న సంస్కృతుల ప్రజలు నివసించే నగరమని, మనమంతా ఐకమత్యంగా ఉండి పరస్పర సంప్రదాయాలని సంస్కృతిని గౌరవించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఎంపీ రూత్ క్యాడ్బరి మాట్లాడుతూ.. ఇంత గొప్ప సాంస్కృతిక వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సమేతంగా అంతా కలిసి ఇలా వేడుకలు చేసికొని రాబోయే తరాలకి తెలియజెప్పడం ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రముఖ నృత్య కళాకారిణి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, రాగసుధా వింజమూరి చేసిన మహా శక్తి నృత్యం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కార్యక్రమంలో అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, ఉపాధ్యక్షులు శుషమన రెడ్డి, సత్య చిలుముల, , అడ్వైజరీ చైర్మన్ మట్టా రెడ్డి,ఎన్నారై టీఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్ దూసరి,ఉదయ్ నాగరాజు,అధికార ప్రతినిధి హరిగౌడ్, సభ్యులు, పవిత్ర రెడ్డి కంది, నవీన్ రెడ్డి, స్వాతి బుడగం, రాకేష్ పటేల్, సత్య పింగిళి, సత్యం కంది, హరి నవపేట్, సుప్రజ, వీర ప్రవీణ్ కుమార్, సురేష్ బుడగం, క్రాంతి, శ్రీ శ్రావ్య, శ్వేతా మహేందర్, శ్రీ లక్ష్మి, రవికిరణ్, గణేష్, మధుసూదన్ రెడ్డి, మల్ రెడ్డి, పృథ్వీ, శ్రీకాంత్, భూషణ్, అవినాష్, శశి, జస్వంత్, మణి తేజ, నిఖిల్, మధు, మనోజ్, అక్షయ్, సందీప్, లడ్డు, స్రవంతి, జాహ్నవి, వెంకట్‌రెడ్డి, వంశీ, రవి పులుసు, మాధవ్, క్రాంతి, వేణు, శ్రీవిద్య, అక్షిత, శ్రీవిద్య, గణేష్ రంజిత్, రవి రతినేని, వంశీ పొన్నం, రాజేష్ వర్మ, తదితరులు ఉన్నారు.

# అమెరికాలో ముగిసిన సుప్రీంకోర్టు సిజెఐ ఎన్‌వి రమణ పర్యటన

అమెరికాలో వివిధ నగరాల్లో ఆరురోజుల పర్యటనను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ ముగించుకుని లండన్ పయనమ య్యారు. ఆయన తన పర్యటలో భాగంగా వాషింగ్టన్‌డీసి, ఫిలడెల్ఫియా, శాన్‌ఫ్రాన్సి స్కోలో పర్యటించి అక్కడి ఎన్నారైలను ఉద్దేశించి మాట్లాడారు. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో తన పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ ప్రసంగిస్తూ, తెలుగు భాష ప్రాధాన్యాన్ని తెలియ జేశారు. తెలుగు వారంతా తెలుగులోనే మాట్లాడాలి.. బిడ్డలకు తెలుగు ప్రథమ భాషగా చదువు చెప్పించాలి. ఎదుగుతున్న పిల్లలతో ఇంట్లో తెలుగులోనే మాట్లాడాలి.. తెలుగులో ఉత్తరాలు రాసే సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. తెలుగులో మాట్లాడేందుకు సిగ్గు పడాల్సిన అవసరమే లేదు. శతక సాహిత్య, భాషా చరిత్రను యువతకు చెప్పాలి. పిల్లలు మాట్లాడే తెలుగును హేళన చేయకూడదు. వారిని తెలుగులోనే మాట్లాడే విధంగా ప్రోత్సహించాలి. భాష లేకపోతే మన సంస్కృతి, చరిత్ర లేదు అన్న విషయాన్ని గుర్తించాలి. జాతే అంతరించి పోయే ప్రమాదాన్ని గుర్తించాలి..అంటూ సభికులకు సూచనలు అందించారు. ఇదే సందర్భంలో మహిళా సాధికారత గురించి కూడామాట్లాడారు. ఐటీ విప్లవం ప్రారంభం కాకమునుపే ఎంతో భారతీయులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తాను రుజువు చేసుకున్నారన్నారు. భారతీయ అమెరికన్ల సదస్సులో సీజే కొన్ని ఆసక్తిదాయక వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా వివిధ పార్టీలు వాటి నడవడి గురించి కూడా వివరిస్తూనే,. వారిని ఉద్దేశించి కొన్ని చురకలు అంటించారు. మనం విసిరేయాల్సింది రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించే వ్యక్తులను తప్పితే రాజ్యాంగాన్ని కాదు.ప్రతి అయిదేళ్లకోసారి పాలకుల పనితీరుపై తీర్పు ఇచ్చే అధికారాన్ని ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చింది. భారతీయ పౌరులు ఇప్పటివరకూ తమ బాధ్యతను అద్భుతంగా నిర్వహించారు అంటూ కొనియాడారు. మేం రాజ్యాంగానికే విధేయులం.. రాజ్యాంగాన్ని శిలాశా సనంగా కాకుండా చూడకూడదు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా వ్యవస్థలూ మారాలి అని అన్నారాయన. శాన్ ఫ్రాన్సిస్కోలోని భారతీయ సంఘాలు సీజే దంపతులను సత్కరించాయి. కార్యక్రమంలో భారత్ బయోటెక్ జేఎండీ సుచిత్ర ఎల్లా, భారతీయ అమెరికన్ల సంఘం అధ్యక్షులు కోమటి జయరాం, భారత కాన్సల్ జనరల్ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అమెరికా పర్యటనలో జస్టిస్ ఎన్‌వీ రమణ దంపతులకు కాలిఫోర్నియాలో ఇండో అమెరికన్ అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్(40 భారతీయ సంఘాల కూటమి) ఆయన కోసం ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ అధ్యక్షుడు జయరాం కోమటి, ఇతర కార్యవర్గ బృందాలతో పాటు భారీ సంఖ్యలో తెలుగువారు, ఎన్నారైలు పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన ఇండో-అమెరికన్లకు ఉద్దేశించి ఇవాళ మినీ ఇండియాలో ఉన్నట్లుగా ఉందని సీజేఐ ఎన్వీ రమణ అన్నారు. గత రెండు దశాబ్దాల్లో ఇండియాలో ఎన్నో మార్పులు జరిగాయని తెలిపారు.

**వాషింగ్టన్‌డీసీలో...**

వాషింగ్టన్ డీసీలో ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన "మీట్ అండ్ గ్రీట్"లో పాల్గొని సిజెఐ రమణ మాట్లాడుతూ, తెలుగువారు వృత్తి-ప్రవృత్తుల రీత్యా ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా మూలాలను, మట్టి వాసనను, మాతృ భాషను, సంస్కృతి-సంప్రదాయాలను విడనాడవద్దని కోరారు. 'గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక కష్టనష్టాలు ఎదుర్కొని మీరు ఇక్కడకు వచ్చారు. ఆస్తులు అమ్మి మిమ్మల్ని చదివించిన తల్లిదండ్రులను గుర్తుకు తెచ్చుకోండి. మట్టి వాసన మర్చిపోకండి. మీ బంధుమిత్రులు, చదువు నేర్పిన గురువులను తప్పనిసరిగా ఏడాదికి ఒకసారో, రెండుసార్లో కలిసి మాట్లాడండి. ఫోన్లో మాట్లాడడం కంటే స్వయంగా వెళ్లి పలకరిస్తే వచ్చే అనుభూతి వేరు' అని ఆయన చెప్పారు.

**ఫిలడెల్ఫియాలో...**

ఫిలడెల్ఫియాలోని చారిత్రక 'ఇండిపెండెన్స్ హాల్'ను సందర్శించిన తర్వాత సీజేఐ జస్టిస్ రమణ మాట్లాడుతూ- స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలను కాపాడుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా అవిశ్రాంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పవిత్ర స్థలం నుంచి ఉద్భవించిన విలువలు ప్రజాస్వామ్య దేశాలన్నింటికీ స్ఫూర్తిని ఇచ్చాయని చెప్పారు. అవి ఈ నాటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ధ్వనిస్తున్నా యన్నారు.

**ఘనంగా వీడ్కోలు...**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు ఆరు రోజుల పాటు అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆరు రోజుల పర్యటన అనంతరం.. వారికి శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో భారత సంతతి వ్యక్తులు.. ఎన్నారైలు.. భారత దౌత్య కార్యాలయ జనరల్ డాక్టర్ నాగేంద్ర ప్రసాద్.. ఆయన బృందం.. సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు ఘన వీడ్కోలు పలికారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి లండన్ చేరుకునే సీజేఐ దంపతులు.. రెండు రోజులు అక్కడే ఉంటారు. అక్కడ జరిగే సదస్సులో పాల్గొని భారత్‌కు తిరుగు పయనమవుతారు.

# 'తానా' ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపు



ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, కారేపల్లి గ్రామంలో ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. జూన్ 26 న గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహించిన ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపును సుమారు 450 మందికి పైగా ఉపయోగించుకున్నారు. తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపుకు సమర్పకులు. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ సభ్యులు రాములు నాయక్, శాసనమండలి సభ్యులు మధు తాతా ప్రారంభించారు. మధు తాతా ఇంతకుముందు అమెరికాలో ఉన్నప్పుడు తానా సెక్రటరీగా సేవలందించడం విశేషం.

ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామాన్ని మర్చిపోకుండా సేవలందిస్తున్న తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి ని అభినందించారు. ఇలాగే చాలామంది ఎన్నారైలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా సునీల్ సావిలి, శ్రీనివాస్ జరుగుల మరియు తెరాస నాయకులు పాల్గొన్నారు. కారేపల్లి మరియు చుట్టుపక్కల సుమారు 8 గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తానా సేవలను అభినందిస్తూ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, ఫౌండేషన్ ట్రస్టీ విద్య గారపాటి మరియు తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి తదితరులను కొనియాడారు.

# డల్లాస్‌లో జొన్నవిత్తులకు ఘన సన్మానం...

డల్లాస్ మెట్రో ఏరియాలో ఫ్రిస్కో నగరంలో ఉన్న కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్)లు సంయుక్తంగా “యజ్ఞేశ్వర శతకము” పద్యగాన మహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాయి. ముందుగా దేవాలయ చైర్మన్ డా. వెలగపూడి ప్రకాశరావు తెలుగు వేదకవి, సినీగీత రచయిత జొన్నవిత్తులగారితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని, మహా విద్వత్తు వున్న కవి, రచయిత డాలస్ రావడం మన అదృష్టమని, వారిని దేవాలయం తరపున ఘనంగా ఆహ్వానిస్తున్నాను అని అన్నారు. డల్లాస్-ఫోర్ట్ వర్త్ తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన సాహితీ ప్రియులందరికీ సాదర స్వాగతం పలికి, తానా మరియు టాంటెక్స్ సంస్థలు కలసి పనిచేస్తూ మున్ముందు కూడా అనేక మంచి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు సారధ్యంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని, అందరూ తానా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తెలుగుసారధి, తానా పూర్వ అధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర ఈ సభకు అధ్యక్షత వహించగా ఆచార్య డా. పుదూర్ జగదీశ్వరన్ ప్రత్యేక అతిథిగా యజ్ఞేశ్వర శతక సమీక్షకులుగా చక్కని విశ్లేషణ చేశారు.

తెలుగువేదకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు సకల దేవతా మూర్తులు కొలువైనటువంటి పవిత్ర కార్య సిద్ధి హనుమాన్ దేవాలయంలో తనకు దైవదర్శనం ఒక దివ్యమైన అనుభూతినిచ్చింది అని, ప్రకాశరావు గారు హిందూ మతం, ధర్మం కోసం చేస్తున్న కృషి, తపన చాలా గొప్పవని అభినందించారు. సభాధ్యక్షులు, అమెరికా తెలుగుసారధి డా. ప్రసాద్ తోటకూర తెలుగు భాష, సాహిత్యంపై ఉన్న మక్కువతో ప్రపంచంలో ఉన్న తెలుగువారికి మంచి కార్యక్రమాలు అందించడంలో గొప్ప దార్శనికులు అని, గొప్ప వక్త అని కవి




జొన్నవిత్తుల కొనియాడారు. డా. పుదూరు జగదీశ్వరన్, మొట్ట మొదటి అమెరికా తెలుగు అష్టావధాని అని, వారు ఈరోజు యజ్ఞేశ్వర శతకం సమీక్షకులుగా వ్యవహరించడం ఆనందదాయకం అన్నారు. వేదకవి జొన్నవిత్తుల తాను రాసిన “యజ్ఞేశ్వర శతకం” నుండి అనేక పద్యాలను మాధుర్యంగా పాడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. యజ్ఞేశ్వరుడు అంటే విష్ణుమూర్తి, అగ్ని దేవుడు, అగ్ని రూపంలో వున్న విష్ణుమూర్తి, ఆయనే శివుడు, బ్రహ్మ, విష్ణువు. అగ్ని సూక్తంతోనే ప్రారంభం, ఋగ్వేదం కూడా అని, ఈ అగ్ని ఆరాధన అనేది మన ఋషులు చేశారు. మనం విగ్రహారాధన కంటే ముందు అగ్ని ఆరాధన ప్రారంభమైంది, మన భారతీయత, ఋషి పరంపర. అగ్ని లేనిదే ఏమీ లేదు, ఈ యజ్ఞేశ్వర శతకం సులభంగా అందరికీ అర్ధమయ్యేలా సరళమైన భాషలో రాశానని ప్రకటించారు.

డా. పుదూర్ జగదీశ్వరన్ యజ్ఞేశ్వర శతకపద్య సమీక్షలో జొన్నవిత్తుల విశిష్ట కవి, తెలుగువేదకవి అని, మహా కవులు దీర్ఘ సమాసాలు వాడతారని, వీరి పద్యాలలో కూడా దీర్ఘ సమాసాలు, చక్కటి పద ప్రయోగాలు పుష్కలంగా ఈ యజ్ఞేశ్వర శతకంలో ఉన్నాయని అన్నారు. శ్రీ జొన్నవిత్తుల గారిని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) కార్యవర్గ బృందం శాలువా, జ్ఞాపిక ఇచ్చి, ” 21వ శతాబ్దపు శతక సార్వభౌమ” అనే బిరుదుతో సత్కరించారు. టాంటెక్స్ అధ్యక్షులు ఉమామహేష్ పార్నపల్లి వందన సమర్పణలో మాట్లాడుతూ శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని, తానా, టాంటెక్స్ కలసి ఇక ముందు కూడా పరస్పర సహకారంతో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్ తోటకూర, డా. పుదూర్ జగదీశ్వరన్, శ్రీకాంత్ పోలవరపు, సతీష్ కొమ్మన, చినసత్యం వీర్నపు, సతీష్ బండారు, భానుమతి ఇవటూరి, సత్యన్ కళ్యాణ్ దుర్గ్, లెనిన్ వేముల, అనంత్ మల్లవరపు, వెంకట్ ములుకుట్ల, లోకేష్ నాయుడు కొణిదల, డా. ఊరిమిండి నరసింహా రెడ్డి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, డా. ప్రకాశరావు వెలగపూడి, లెనిన్ వీర, విజయ్ కొల్లపనేని, కృష్ణమోహన్ రెడ్డి, వెంకట్, డా. రతీరెడ్డి, సాగర్ అందవోలు, చంద్రహాస్ మద్దుకూరి, పాలేటి లక్ష్మి, కళ్యాణి తాడిమేటి తో సహా ఎంతో మంది భాషాభిమానులు పాల్గొన్నారు.

# బోస్టన్‌లో తానా 5కె రన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ఫౌండేషన్ ‘మీ కోసం మీ స్వంత ఊరి ప్రజల సేవ కోసం’ అంటూ 5కె వాక్/రన్ కార్యక్రమాన్ని మళ్ళీ మొదలుపెట్టింది. తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి చొరవ తీసుకొని ముందుగా బోస్టన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా విజయవంతం చేసి ఎప్పటిలానే అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారు. 200 మందికి పైగా పాల్గొన్న ఈ న్యూ ఇంగ్లండ్ రీజియన్ 5కె వాక్/రన్ లో 50 మందికి పైగా పాల్గొన్న పిల్లలకు 1కె వాక్/రన్ నిర్వహించడం విశేషం. ఆహ్లాదకరంగా సాగిన ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి ప్రసంగిస్తూ తానా ఫౌండేషన్ ప్రస్తుత నాయకత్వం నిర్వహిస్తున్న వివిధ సేవాకార్యమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు మోహన్ నన్నపనేని, నిర్వాణ హెల్త్ సీఈఓ రవి ఇక, నాట్స్ నాయకులు శ్రీనివాస్ గొండి తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. సిటీ కోఆర్డినేటర్ కేపి సోంపల్లి,




ప్రశాంత్ కాట్రగడ్డ, సూర్య తెలప్రోలు, శ్రీనివాస్ ఎండూరి, గోపి నెక్కలపూడి తదితరులు ఈ 5కె వాక్/రన్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. అలాగే స్థానిక తెలుగు సంఘం తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ (%టా+దీ%) నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. న్యూ ఇంగ్లాండ్ మాజీ ప్రాంతీయ కార్యదర్శులు కోటేష్ కందుకూరి, రావు యలమంచిలి, శ్రీనివాస్ కొల్లిపర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి కీలకపాత్ర పోషించాలి....

## ఆటా వేడుకల్లో ఎన్నారైలు



తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఎన్నారైలు నినదించారు. ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్) మహాసభలకు హాజరైన సందర్భంగా టీఆర్ఎస్ యూఎస్ఏ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత, మంత్రులు, ఎమ్మెల్యేలతో 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ యూఎస్ఏ విభాగం తరఫున వారికి నరసింహ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల మాట్లాడుతూ టీఆర్ఎస్ శాఖల పనితీరును వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 50కిపైగా దేశాల్లో శాఖలున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ అన్నారు. దేశ రాజకీయాల్లో కేసీఆర్ నాయకత్వం అవసరమని ఎన్నారైలంతా కోరుకుంటున్నారని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రభుత్వరంగ సంస్థలను తన స్నేహితుడు అదానీకి కట్టబెడుతున్నారని, అసలు దేశానికి ప్రధానిగా మోదీ ఉన్నారా? అదానీ ఉన్నారా? అనే అనుమానం కలుగుతుందన్నారు. రైతులు, పేదలు రెండు కండ్లుగా సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ అని అన్నారు. ప్రస్తుతం దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం కరెంట్ కోతలు లేవని, తాగునీటి వెతలు లేవని, వలసలు అసలే లేవని తెలిపారు. దేశానికి పన్నుల రూపంలో అత్యధిక వాటా తెలంగాణ ఇస్తున్నదని గుర్తుచేశారు. బీజేపీకి ఒక విధానం, నినాదం లేదని.. కేవలం విద్వేశాలను రెచ్చగొట్టమే వాళ్ల ఎజెండా అని విమర్శించారు. కశ్మీర్‌లో మత రాజకీయం అన్నిచోట్లా విద్వేష రాజకీయాలు చేస్తున్నదని మండిపడ్డారు.

ఆరు దశాబ్దాలుగా దేశాన్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం దిక్కు లేకుండాపోయిందన్నారు. దేశాన్ని గడిచిన ఎనిమిదేండ్లుగా సాగుతున్న మోదీ పాలనలో దారిద్ర్యం మరింత పెరిగి పోయిందని విమర్శించారు. బీజేపీ పాలనలో తెలంగాణకు పెద్దగా ఒరిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. యావత్ భారత్ ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా జై భారత్ , జై కేసీఆర్ , జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమం మార్మోగింది. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరమంటూ సంపూర్ణ మద్దతు తెలిపారు.
అలాగే అమెరికా టీఆర్ఎస్‌తో పాటు వివిధ దేశాల్లో ఉన్న టీఆర్ఎస్ శాఖలు వారివారి వృత్తులను కొనసాగిస్తూనే అన్నిరకాల మద్దతు ఇస్తున్నారంటూ కవిత ప్రశంసించారు. ఆట సభలకు హాజరైన టీఆర్ఎస్ బృందానికి అన్ని రకాల ఏర్పాటు చేసినందుకు యూఎస్ఏ శాఖను అభినందించారు. కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, గాదరి కిశోర్, చల్లా ధర్మారెడ్డి, గువ్వల బాలరాజు, క్రాంతి కిరణ్, బొల్లం మల్లయ్య, టీఎస్ఐఐసీ చైర్మన్ గాదరి బాలమల్లు, యూఎస్ఏ టీఆర్ఎస్ సభ్యులు పూర్ణ బైరి, నరసింహారావు నాగులవంచా, అనిల్ ఎర్రబెల్లి, రవి దన్నపనేని, సక్రు నాయక్, నవీన్ జలగం, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.

# ఘంటసాలకు 'భారతరత్న' ఇవ్వాలి...








అమరగాయకుడు, ప్రముఖ సంగీత దర్శకులు, మరియు స్వాతంత్ర సమరయోధుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు గారి శత జయంతి వేడుకల సందర్భంగా వారికిభారతరత్న పురస్కారం ఇవ్వడం సముచితం అనే నినాదంతో శంకరనేత్రాలయ యుఎస్ఏ అధ్యక్షుడు బాల ఇందుర్తి ఆధ్వర్యములో ఇప్పటివరకు 130 పైగా టీవీ కార్యక్రమాలను నిర్వహించి ప్రపంచం నలుమూలలో ఉన్న తెలుగుసంస్థలను ఏకతాటిపై తీసుకువస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజు చిలువేరు, మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, వ్యాఖ్యాతగా 26 జూన్ 2022 నాడు జరిగిన అంతర్జాల కార్యక్రమములో గీతరచయిత, పలు అవార్డుల విజేత అనంత శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అమరగాయకుడు, ప్రముఖ సంగీతదర్శకులు, మరియు స్వాతంత్ర సమరయోధుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు గారికోసం 32 దేశాల పైగా తెలుగు సంస్థల ప్రతినిధులు అందరు కలసి ఏకతాటిపై వచ్చి వారికి భారతరత్న పురస్కార కోసం చేయడం అభినందనీయం అని తెలిపారు. అడిలైడ్ ఆస్ట్రేలియా నుంచి ఘంటసాల శ్యామల అతిథిగా పాల్గొని వారి నాన్నగారితో చిన్ననాటి రోజులను ప్రేక్షకులతో పంచుకున్నారు. అలాగే నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నాన్ని ఘంటసాల కుటుంభం తరుపున మనస్పూర్తిగా అభినందిస్తూ, మనందరి ప్రయత్నాలు సఫలం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ నుండి శ్రీ సాంస్కృతికకళాసారథి వ్యవస్థాపక అధ్యక్షుడు రత్న కుమార్ కవుటూరు మాట్లాడుతు ఇప్పటిదాక ఈకార్యక్రమలో పాల్గొన్న 32 దేశాల సేవలను కొనియాడారు.

అంజయ్య చౌదరి లావు, తానా అధ్యక్షుడు, యు.యెస్.ఏ శంకరనేత్రాలయ బోర్డు సభ్యులు పార్థ చక్రవర్తి, సోమ జగదీష్, రమేష్ వల్లూరి వ్యవస్థాపక అధ్యక్షుడు, అట్లాంటా తెలుగు సంస్కృతి, శ్రీనివాస్ దుర్గం గాయకుడు, అట్లాంటా, నెదర్లాండ్స్ నుండి సురేందర్ బోడకుంట అధ్యక్షుడు నెదర్ల్యాండ్స్ తెలుగు అసోసియేషన్, తైవాన్ నుండి డా. దామోదర్ జన్మంచి, అధ్యక్షుడు తైవాన్ తెలుగు అసోసియేషన్, కోలపల్లి వీఆర్ హరీష్ నాయుడు బ్యాంక్ ఆఫ్ఫీ ఘంటసాల (స్థాపించబడింది. 1974) మచిలీపట్నం, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న అందరికి బాల ఇందుర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు.













# అభిమానులకు పండుగ....
# కొత్త సినిమాలు వస్తోంది....

**బ్రహ్మాస్త్ర పార్ట్ వన్: శివ, షంషేరా, అవతార్: ది వే ఆఫ్ వాటర్, థోర్: లవ్ అండ్ థండర్..**

సినిమా అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాటి డేట్‌లను ప్రకటించారు. అందులో అక్కినేని నాగార్జున నటించిన సినిమా కూడా ఉంది. బ్రహ్మాస్త్ర పార్ట్ వన్: శివ.., షంషేరా, అవతార్: ది వే ఆఫ్ వాటర్, థోర్: లవ్ అండ్ థండర్.. క్రిస్ హెమ్స్ వర్త్, నటాలీ పోర్ట్ మన్ నటించిన సినిమాలు దేశంలోని 3డి, 2డి స్క్రీన్‌లలో విడుదల కానుంది. ట్రిపుల్ ట్రీట్ ఇచ్చే సినిమాలు ఇవేనంటూ ట్విట్టర్‌లో ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. బ్రహ్మాస్త్రా పార్ట్ వన్: శివ.. దీనికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ధర్మ ప్రొడక్షన్స్ మద్దతుతో అలియా భట్, రణబీర్ కపూర్ నటించనున్నారు. మౌని రాయ్, నాగార్జున అక్కినేని, అమితాబ్ బచ్చన్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్రల్లో ఉండబోతున్నారు. స్టార్ స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ప్రైమ్ ఫోకస్, స్టార్‌లైట్ పిక్చర్స్ నిర్మాణ సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి. సెప్టెంబర్ 9న ఈచిత్రం థియేటర్లలోకి రానుంది. హిందీలో కూడా ఈ మూవీ రిలీజ్ అవుతోంది. బాహుబలి చిత్రాల దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి నాలుగు దక్షిణాది భాషలలో అందించారు. యశ్ రాజ్ ఫిలింస్ మద్దతుతో రణ్‌బీర్ కపూర్ నటించిన మరో చిత్రం 'షంషేరా' కూడా థోర్ కంటే ముందు ట్రైలర్‌లను రిలీజ్ చేసి ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. ఇందులో కపూర్ నిర్భయమైన డకాయిట్ పాత్రలో కనిపించనున్నారు. అతను డ్యూటీ ద్వారా బందిపోటు అని నమ్ముతూ పెరుగుతాడు. స్వేచ్ఛ అతని విశ్వాసం. అతను దాని కోసం ఏదైనా చేస్తాడు. ఈ చిత్రంలో సంజయ్ దత్, వాణీ కపూర్, రోనిత్ బోస్ రాయ్, సౌరభ్ శుక్లా తదితరులు నటిస్తున్నారు. 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' స్టార్ సిగోర్నీ వీవర్ సైన్స్ ఫిక్షన్ చలనచిత్రంలో కనిపించిన కేట్ విన్స్ లెట్ రాబోయే సినిమాలో కూడా ఉండనున్నట్టు ఆన్‌లైన్‌లో కనిపించింది. వాటిలో ఆమె పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తోంది. డిస్నీ యొక్క రాబోయే చిత్రం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' డిసెంబర్ 16, 20వ తేదీల్లో సెంచరీ స్టూడియోస్ ద్వారా రిలీజ్ అవుతోంది. ఇది ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది.





# పొన్నియిన్ సెల్వన్ సెప్టెంబర్ 30న

స్టార్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మాణమైన పొన్నియిన్ సెల్వన్ చిత్రం. ఈ ఏడాది సెప్టెంబర్ 30న థియేటర్లలో విడుదల కానుంది పొన్నియిన్ సెల్వన్ చిత్రం. కల్కి కృష్ణమూర్తి రచించిన 1955 నాటి నవల 'పొన్నియిన్ సెల్వన్' ఆధారంగా తయారవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మాస్టర్‌పీస్ అని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఈ నవల ప్రచురితమైన తర్వాత నుంచీ అనేకమంది దర్శకులు దాన్ని సినిమాగా తియ్యాలని కలలు కన్నారు కానీ, సఫలీకృతులు కాలేకపోయారు. ఇప్పుడు మ–ణిరత్నం తన కలను నిజం చేసుకుంటున్నారు. 10వ శతాబ్దంలో చోళ సామ్రాజ్యం కోసం ఆ రాజవంశీకుల మధ్య జరిగే ఘర్షణల నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ మూవీని నిర్మించేందుకు లైకా ప్రొడక్షన్స్ ముందుకు రావడంతో షూటింగ్ స్టార్ట్ చేశారు మణిరత్నం. ఈ సినిమా నిర్మాణంలో ఆయన సొంత నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ కూడా పాలు పంచుకుంటోంది. ఎలంగో కుమారవేల్‌తో కలిసి ఈ మూవీకి స్క్రిప్ట్ సమకూర్చారు మణిరత్నం. టైటిల్ రోల్ పొన్నియిన్ సెల్వన్‌గా పిలవబడే రాజరాజ చోళునిగా జయం రవి, అతని అన్న ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, వల్లవరాయన్‌గా కార్తీ, రాణి నందినిగా ఐశ్వర్యా రాయ్ నటిస్తుండగా, త్రిష, శోభిత ధూళిపాళ, జయరామ్, ఐశ్వర్య లక్ష్మి, విక్రమ్ ప్రభు, శరత్‌కుమార్, పార్తీపన్, ప్రభు, ప్రకాశ్‌రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రధారులు. ఎ.ఆర్. రెహమాన్ మ్యూజిక్ అందిస్తోన్న ఈ ఎపిక్ మూవీకి రవి వర్మన్ సినిమాటోగ్రాఫర్‌గా, ఎ. శ్రీకర ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.


# ప్రభాస్‌తో – అనుష్క కాంబినేషన్ మరోసారి



సినిమాల్లో కాంబినేషన్‌లు బాగా కుదిరితే సినిమాలు హిట్టవుతుంటాయి. హీరో,హీరోయిన్‌ల మధ్య కెమిస్ట్రీ కుదిరితే వచ్చే జోరు సినిమాలకు ప్లస్ పాయింట్ అవుతుంటుంది. అలాగే అనుష్క, ప్రభాస్ జోడీకి ఫ్యాన్స్ ఎక్కువగా ఉన్నారు. వీరిద్దరు స్క్రీన్ పై కనిపిస్తే చూడాలనుకున్నవారు ఎంతోమంది. వారు కలిసి నటించిన చాలా చిత్రాలు విజయవంత మయ్యాయి. బిల్లా, మిర్చి, బాహుబలి వంటి చిత్రాలలో వీరిద్దరూ కలిసి నటించారు. ప్రభాస్ హీరోగా మారుతీ దర్శకత్వం వహించనున్న అప్ కమింగ్ ప్రాజెక్ట్ లో అనుష్కను మెయిన్ లీడ్ హీరోయిన్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి ఈ ఏడాదే షూటింగ్ ప్రారంభించనున్నారు. ఈ మూవీలో ముగ్గురు హీరోయిన్లు నటించనుండగా, మిగిలిన ఇద్దరు హీరోయిన్లను త్వరలో కన్ఫార్మ్ చేయనున్నారు. కాగా ఈ సినిమా ఒక కామిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని ప్రస్తుతం రాజా డీలక్స్ అనే టైటిల్ ను సెట్ చేసినట్టు నిర్మాతలు ఇదివరకే పేర్కొన్న సంగతి తెలిసిందే. డివివి దానయ్య నిర్మించనున్న ఈ ఆసక్తికరమైన చిత్రం 2-3 షెడ్యూల్స్‌లో పూర్తి కానుంది.

# ఐటెంసాంగ్‌లో హీరోయిన్ అంజలి

స్టార్ హీరోయిన్స్ కొన్ని సినిమాల్లో ఐటెంసాంగ్‌లో కూడా నటిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. పారితోషికాన్ని అందుకుంటున్నారు. హీరోయిన్ అంజలి కూడా సరైనోడు సినిమాలో స్పెషల్ సాంగ్ లో మెరిసిన విషయం తెలిసిందే. తాజాగా అంజలి మరోసారి ఐటెంసాంగ్‌లో మెరవనుంది. యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం మాచర్ల నియోజక వర్గం చిత్రంలో అంజలి ఐటెం సాంగ్‌లో కనిపించనున్నది. నితిన్ ఈ చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా నటిస్తున్నారు. కృతిశెట్టి, క్యాథెరీన్ థెరిస్సా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆదిత్య మూవీస్ ఎంటర్టైనమెంట్స్, శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్లపై ఎన్.సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ ఎడిటర్ ఎంఎస్.రాజశేఖర్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 12న విడుదల కానుంది. మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చుతున్నారు.



SAMOOHA
PROJECTS PVT LTD

# SAMOOHA GOLDEN GATE

PHARMA CITY, HYDERABAD






## Our Projects

SAMOOHA GREEN PHARMA ONE

SAMOOHA PHARMA VALLEY

SAMOOHA GOLDEN GATE

SAMOOHA PHARMA VILLAGE

SAMOOHA VAARI SONTHILLU

SAMOOHA PHARMA AVENUE

CONTACT

7780698936 / 9652659730

www.samoohaprojects.com

# హైదరాబాద్‌లో ఇళ్ళ అమ్మకాల జోరు..



హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఇళ్ళ అమ్మకాలు జోరందుకున్నాయి. కాకపోతే కొత్తగా వస్తున్న ప్రాజెక్టుల్లో ఇళ్ళ కొనుగోలుకు, ప్లాట్ల కొనుగోలుకు పలువురు ఆసక్తి చూపిస్తుండటంతో అమ్మకాలు పెరుగుతున్నాయి. గత సంవత్సరం హైదరాబాద్ నగరంలో 25,410 యూనిట్లు అమ్ముడుపోగా.. ఇందులో 55 శాతం ఇళ్లు కొత్తగా ప్రారంభమైనవేనని ఓ నివేదికలో పేర్కొన్నారు. ఇళ్ళను కొనుగోలు చేయాలనుకున్నవారు లాంచింగ్ ప్రాజెక్ట్స్ లో ఉన్న ఇళ్లపై విక్రయాల వృద్ధికి కారణమని అనరాక్ నివేదిక వెల్లడించింది.

దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ రియల్టీ మార్కెట్ జోరు కొనసాగించింది. ఇతర నగరాలతో పోల్చి చూస్తే కొత్త ప్రాజెక్టుల్లో యూనిట్ల అమ్మకాలు ఇక్కడే ఎక్కువగా నమోదయ్యాయి. 2021లో హైదరాబాద్ మార్కెట్లో 25,410 ఇళ్ల యూనిట్లు అమ్ముడు కాగా, అందులో 55 శాతం యూనిట్లు కొత్తగా ప్రారంభించిన ప్రాజెక్టుల్లోనివే కావడం గమనార్హం. 2019లో 16,560 యూనిట్ల ఇళ్ల అమ్మకాలతో పోలిస్తే స్వీకరణ రేటు (మొత్తం విక్రయాల్లో కొత్త ప్రాజెక్టులకు సంబంధించి) పెరిగింది.

ప్రాపర్టీ కన్సల్టెన్సీ సేవల సంస్థ అనరాక్ ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. దేశంలోని ఏడు నగరాల్లో 2021లో కొత్తగా మొదలుపెట్టిన ప్రాజెక్టుల్లో 35 శాతం ఫ్లాట్స్ వెంటనే అమ్ముడుపోయినట్టు వెల్లడించింది. బ్రాండెడ్ డెవలపర్ల నుంచి కొత్త ప్రాజెక్టులు రావడం, అదే సమయంలో ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడులకు డిమాండ్ ఏర్పడడం సానుకూలించినట్టు పేర్కొంది. హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్), పుణె, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై నగరాలకు సంబంధించిన గణాంకాలకు ఇందులో చోటు కల్పించింది.

దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో గతేడాది 2.37 లక్షల యూనిట్లు అమ్ముడుపోగా.. ఇందులో 34 శాతం కొత్తగా ప్రారంభమైన ఇళ్లే. 2020లో ఈ తరహా గణాంకాలు పరిశీలిస్తే.. 1.38 లక్షల యూనిట్లు అమ్ముడుపోగా.. కొత్త గృహాల వాటా 28 శాతంగా ఉంది. అలాగే 2019లో 2.61 లక్షల ఇళ్లు విక్రయం కాగా.. వీటి వాటా 26 శాతంగా ఉంది. ఈ తరహా విక్రయాలు అత్యధికంగా హైదరాబాద్‌లోనే జరిగాయి. గతేడాది నగరంలో 25,410 యూనిట్లు సేల్ కాగా.. 55 శాతం కొత్త గృహాలే అమ్ముడుపోయాయి. అలాగే 2019లో 16,590 ఇళ్లు విక్రయం కాగా వీటి వాటా 28 శాతంగా ఉంది. అత్యల్పంగా ముంబైలో 2021లో 76,400 యూనిట్లు అమ్ముడుపోగా.. కొత్త గృహాల వాటా 26 శాతంగా ఉంది.

గత 3-4 ఏళ్లలో నివాస సముదాయాలలో పెట్టుబడుల నుంచి నిష్క్రమించిన ఇన్వెస్టర్లు.. వాణిజ్యం, రిటైల్, గిడ్డంగుల వంటి ఇతర విభాగాలలో పెట్టుబడులపై దృష్టిసారించారు. వారంతా తిరిగి రెసిడెన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్లపై ఫోకస్ పెట్టారు. ఇదే సమయంలో లిస్టెడ్, బ్రాండెడ్ డెవలపర్లు భారీ స్థాయిలో రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లను ప్రారంభిస్తున్నారు. దీంతో గతేడాది దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో 2.37 లక్షల యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. గడువులోగా నిర్మాణం పూర్తి చేయగల సామర్థ్యం ఉన్న డెవలపర్ల ప్రాజెక్ట్‌లలో కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ముంబైలో 76,400 గృహాలు అమ్ముడుపోగా.. కొత్త గృహాల వాటా 26 శాతంగా ఉంది. అలాగే ఎన్‌సీఆర్‌లో



40,050 ఇళ్లు విక్రయం కాగా వీటి వాటా 30 శాతం, చెన్నైలో 12,530 గృహాలు సేలవగా లాంచింగ్ యూనిట్ల వాటా 34 శాతం, కోల్‌కతాలో 13,080 ఇళ్లు అమ్ముడుపోగా.. వీటి వాటా 34 శాతం, బెంగళూరులో 33,080 యూనిట్లు విక్రయం కాగా.. కొత్త ఇళ్ల వాటా 35 శాతం, పుణేలో 35,980 ఇళ్లు అమ్ముడు పోగా.. లాంచింగ్ యూనిట్ల విక్రయాల వాటా 39 శాతంగా ఉంది.

# భారత రియల్ ఎస్టేట్‌పై అమెరికా పెట్టుబడిదారుల దృష్టి

భారత రియల్ ఎస్టేట్ రంగంలో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు బాగా పెరిగాయి. 2017-21 సంవత్సరాల మధ్య రియల్ ఎస్టేట్ రంగంలోకి 23.9 బిలియన్ డాలర్ల మేర (రూ.1.79 లక్షల కోట్లు) విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు ఐదు సంవత్సరాలతో పోలిస్తే మూడు రెట్లు పెరిగినట్టు కొలియర్స్-ఫిక్కీ నివేదిక తెలిపింది. అమెరికా, కెనడా నుంచి వచ్చిన పెట్టుబడులే 60 శాతంగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) తీసుకురావడం విదేశీ ఇన్వెస్టర్లలో జోష్ నింపింది. 'భారత రియల్ ఎస్టేట్ పరిశ్రమలో విదేశీ పెట్టుబడులు' పేరుతో ఈ నివేదిక విడుదలైంది. 2016లో నియంత్రణ పరమైన సంస్కరణలను (రెరా) చేపట్టడంతో భారత రియల్టీ పట్ల విదేశీ ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడినట్టు ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ కొలియర్స్ తెలిపింది. "పారదర్శకత లేమి వల్ల విదేశీ ఇన్వెస్టర్లు గతంలో భారత రియల్టీ మార్కెట్లో పెట్టుబడులకు దూరంగా ఉండేవారు. 2017 నుంచి ఎంతో ఆశావహంతో పెట్టుబడులు పెట్టడం మొదలైంది" అని కొలియర్స్ వివరించింది.

2017-21 కాలంలో భారత రియల్టీలోకి 23.9 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగా.. 2012-16 మధ్య వచ్చిన పెట్టుబడులు 7.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2012-21 మధ్యలో భారత్ రియల్ ఎస్టేట్ పరిశ్రమలోకి మొత్తం పెట్టుబడులు 49.4 బిలియన్ డాలర్లుగా ఉంటే, ఇందులో విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చిన మొత్తం 64 శాతంగా ఉంది. 2017-21 మధ్య విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల వాటా 82 శాతానికి పెరిగింది. ఇది అంతకుముందు ఐదేళ్ల కాలంలో 37 శాతంగా ఉంది.

Sri Venkateshwara Infra Developers

# Sri Venkateshwara Developers

## Completed Projects :

Sri Venkateshwara's Electronic County @ Maheswaram — DTCP Approved Layout, Confirmed In LP No. 299/08/HRO/H2

Sri Venkateshwara's NASA COUNTY @ Annaram Village — DTCP Approved Layout

Sri Venkateshwara's Orange County @ Shadnagar & Raikal

Sri Venkateshwara's Fab City Pendyal Village, Maheswaram — DTCP Approved Layout

## Ongoing Projects :

Sri Venkateshwara's New City Enclave @ Kothur

Nasa County Phase 2 @ Raikal, Shadnagar.

Samruddhi farms @ Arutla, Kandi.

hmda Approved Layout 000023/LO/Plg/HMDA/2020

DTCP Approved Layout T.L.P. No. 257/2021/H

30 Acres of Prestigious Mega Farm Project

**For Bookings Please Call : 72879 37702**

Visit us : www.svinfradevelopers.com/



**SRI VENKATESHWARA INFRA DEVELOPERS**

P.V.R Complex Building, 2nd Floor, Near Appolo Pharmacy, Shaikpet Dargha, Hyderabad.

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353